క్లుప్తంగా

19న కవి సమ్మేళనం

నరసరావుపేట ఈస్ట్: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ శ్రీశ్రీ కళావేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఈనెల 19న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో 125వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు కళావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల రాకేష్ బుధవారం తెలిపారు.

కబడ్డీ రన్నరప్ కృష్ణవేణి కళాశాల



నరసరావుపేట ఈస్ట్: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల మహిళల కబడ్డీ పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల జట్టు రన్నరప్‌గా నిలవటంతో పాటు జట్టులోని ముగ్గురు విద్యార్థినులు వర్సిటీ జట్టుకు ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈనెల 14న చౌడవరం చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన వర్సిటీ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక పోటీలో తమ విద్యార్థినులు పి.లక్ష్మీ, ఎం.త్రివేణి, ఎం.కావేరి వర్సిటీ జట్టుకు ఎంపికైనట్టు వివరించారు. విద్యార్థినులను ప్రిన్సిపల్ నాతాని, పీడీ ఈదర ఆదిబాబు, అధ్యాపకులు డాక్టర్ డి.యోగేశ్వరరావు, ఎం.బాల కోటేశ్వరరావు అభినందించారు.

కబడ్డీ జట్టుకు ముప్పాళ్ల విద్యార్థి

ఈపూరు: మండలంలోని ముప్పాళ్ల వ్యాయామ కళాశాలకు చెందిన బీపీఈడీ ప్రథమ సంవత్సరం చదువుతున్న కిన్నెర శాంతకుమారి ఇటీవల చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజీలో జరిగిన అంతర్ కళాశాలల కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకట్రావు తెలిపారు. ఈ నెల 20 నుంచి తమిళనాడులోని అలగప్పా యూనివర్సిటీలో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు నాగార్జున యూనివర్సిటీ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినీని కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేదరమెట్ల రామశేషగిరిరావు, అధ్యాపకులు ఆర్. బలరాంనాయక్, ఎం.సురేష్‌కుమార్, ఎం.దాసులు అభినందించారు.

అరుణాచలంకు చిలకలూరిపేట నుంచి ప్రత్యేక బస్సు

చిలకలూరిపేటటౌన్: అరుణాచలం గిరి ప్రదిక్షణకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు పల్నాడు జిల్లా డీపీటీవో శ్రీనివాస్ చెప్పారు. బుధవారం ఏపీఎస్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 25 తేదీ రాత్రి అరుణాచలం గిరి ప్రదిక్షణకు బయలు దేరే బస్సు 26 తేదీ ఉదయం శ్రీకాళహస్తి, మధ్యాహ్నం కాణిపాకం విఘ్నేశ్వర స్వామి, సాయంత్రం సిరిపురం గోల్డెన్ టెంపుల్, 27 ఉదయం అరుణాచలం చేరుకొంటుందన్నారు. తిరిగి 27న బయలు దేరి 28వ తేదీ చిలకలూరిపేటకు చేరుకుంటుందన్నారు. సూపర్ లగ్జరీ టికెట్ ధర రూ. 2500గా నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎస్.రాంబాబు పాల్గొన్నారు.

ఏఎంజీ విద్యార్థిని ప్రతిభ

చిలకలూరిపేట: జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమని ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ మహంతి చెప్పారు. ఈ నెల 11 నుంచి 13 వరకు బాపట్లలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఏఎంజీ హైస్కూల్ విద్యార్థిని పాలపర్తి స్వాతి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ప్రాతినిథ్యం వహించి బంగారు పతకం సాధించింది. తద్వారా త్వరలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జరగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిథ్యం వహించనుంది. ఈ విద్యార్థినికి బుధవారం పాఠశాల ప్రాంగణంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు.

కార్యరూపం దాల్చుతున్న 'గడప గడప' వినతులు

ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు ఆ కార్యక్రమం గడప గడపకూ వెళ్లింది. వారి చెంతన నెలకొన్న సమస్యలను ఆలకించింది. పరిష్కారానికి మార్గాన్ని అన్వేషించింది. వెనువెంటనే కార్యరూపం దాల్చి సమస్యను పరిష్కరించింది. నరసరావుపేట పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని నిశితంగా పరిశీలిస్తే గడప గడపకు కార్యక్రమ వినతులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో తెలుస్తుంది.

- నెరవేరుతున్న ప్రజల కోరికలు
- 34 వార్డుల్లో అభివృద్ధి పనులకు రూ.6.80 కోట్లు
- డిసెంబరు చివరినాటికి పూర్తి చేసేందుకు కసరత్తు



13వ వార్డు ప్రకాష్‌నగర్ సప్తపది వద్ద రోడ్డు మధ్యలో నూతన కల్వర్టు నిర్మాణం చేస్తున్న కూలీలు



13వ వార్డు ప్రకాష్‌నగర్‌లో దేవాలయాల వీధిలో సైడు డ్రెయిన్ నిర్మాణం చేస్తున్న దృశ్యం

నరసరావుపేట: ప్రజల కోరికలు నెరవేరుతున్నాయి. తమకు రోడ్లు కావాలి, సైడు కాలువలు నిర్మించండి, తాగునీరుకు అవకాశం కల్పించండనే ప్రజల వినతులు రూపం దిద్దుకుంటున్నాయి. పురపాలక పరిధిలో చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం పూర్తయి నెలరోజులైంది. ఆ సమయంలో ఇంటింటికీ పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు చేపట్టిన పనులు శరవేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. గడపగడపలో వచ్చిన ప్రజల వినతులకు పరిష్కారం చూపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి వార్డుకు రూ.20 లక్షల నిధులు కేటాయించింది. మొత్తం 34 వార్డులకు రూ.6.80 కోట్ల నిధుల కేటాయింపు చేసింది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు అభివృద్ధి పనులు చేపట్టి 2, 3, 5, 7, 8, 9, 15, 16, 18, 22, 23, 25, 27 వార్డుల్లో సీసీరోడ్లు, సైడు డ్రెయిన్లు, కల్వర్టులు, తాగునీటికోసం పైపులైన్ల నిర్మాణం చేపట్టి పూర్తిచేశారు. ఒకటి, నాలుగు, 10, 12, 13, 14, 17, 19, 24, 26, 28, 29, 30, 31, 32, 33, 34 వార్డుల్లో పనులు జరుగుతున్నాయి. అలాగే ఆరు, 11, 20, 21 వార్డుల్లో చేపట్టాల్సివుంది. ఒక్కో వార్డులో చేపట్టిన పనులు కొన్ని పూర్తి కాగా, మరికొన్నింటికీ పనులు జరుగుతున్నాయి. మొత్తంపై 20 వార్డుల్లో పనులు పూర్తయిన వాటికి ప్రభుత్వం నుంచి కాంట్రాక్టర్లకు నిధులు చేరాయని, చేసిన పనులకు నిధులకు ఢోకాలేదని మున్సిపల్ డీఈ ఓలేటి శ్రీనివాసరావు వెల్లడించారు. మిగిలిన పనులను డిసెంబరు చివరి నాటికి పూర్తిచేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేయండి

- ప్రతి కార్యకర్త తరలి రావాలి
- వైఎస్సార్ సీపీ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి



నాల్గవ వార్డు వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: నరసరావుపేటలో ఈనెల 20న నిర్వహించే సామాజిక సాధికారిక బస్సుయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం రాత్రి పట్టణంలోనే నాల్గవ వార్డు పనసతోటలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన నూతన కార్యాలయాన్ని రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. బస్సుయాత్రకు అందరూ వేలాదిగా తరలిరావాలని కోరారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. పార్టీ విజయం సాధిస్తేనే అందరికీ మనుగడ ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నా పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పొడా చైర్మన్ మిట్టపల్లి రమేష్, ముదిరాజు కార్పొరేషన్ డైరక్టర్ ఇయం.స్వామి మాస్టర్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా, వార్డు ఇన్‌చార్జి షేక్ జానీ భాష, మైనార్టీసెల్ జిల్లా కార్యదర్శి సయ్యద్ ఖాదర్ బాషా, కరిముల్లా, షేక్ మౌలాలి, షేక్ మెహబూబ్ బాష, మైనార్టీ సెల్ సుభాని, మాజీ కౌన్సిలర్ షేక్ మంజూర్, చాంద్, అజ్మల్, సుభాని, జాకీర్, పీర్ వలి, జిలాని పాల్గొన్నారు.

విద్యాసామగ్రి కిట్లు అందజేత



విద్యా సామగ్రి కిట్లు అందజేస్తున్న వేణుగోపాల్

శావల్యాపురం: బెజవాడ చారిట్రబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని నరసరావుపేట డివిజన్ డిప్యూటీ డీఈవో కె.వేణుగోపాల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 60 మంది బాల బాలికలకు విద్యా సామగ్రి కిట్లు అందజేత కార్యక్రమం బెజవాడ చారిట్రబుల్ ట్రస్ట్ సారథ్యంలో నిర్వహించారు. అలాగే పాఠశాల పూర్వ విద్యార్థి పురిమెట్ల అజీమ్ (వ్యాయామ ఉపాధ్యాయులు) పదోవ తరగతి చదువుతున్న పేద విద్యార్థులు ఆరుగురికి పూర్వ విద్యార్థుల సహకారంతో విరాళాలు రూపంలో సేకరించిన రూ. 24 వేలు నగదును అందజేశారు. ఎంపీడీవో పేరు మీనా సీతారామయ్య, ఎంఈవో మద్దికుంట సాంబశివరావు, జిల్లా మానిటరింగ్ అధి కారి పులిపాటి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోడ్డపాటి విజయలక్ష్మి, బెజవాడ చారిట్రబుల్ ట్రస్టు చైర్మన్ సీనియర్ ఆంగ్ల భోదకులు బెజవాడ నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు కె.రామాంజినేయులు, విశ్వసాయి జూనియర్ కళాశాల డైరెక్టరు యడవల్లి శ్రీనివాసశర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుల సహకారం అభినందనీయం

ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు



వారోత్సవాల్లో పాల్గొన్న మాట్లాడుతున్న చుండూరి వెంకటేశ్వర్లు

శావల్యాపురం: వ్యవసాయ సహకార పరపతి సంఘాలు అభ్యున్నతితో రైతులు సహకారం అభినందనీయమని ఈపూరు మార్కెట్ యార్డు చైర్మన్ చుండూరి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని కారుమంచి గ్రామం సొసైటీ కార్యాలయం ప్రాంగణంలో 70వ వ్యవసాయ సహకార పరపతి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలిత సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు సహకార జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలనలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సారథ్యంలో కారుమంచి సొసైటీలో గతంలో లేని విధంగా 3300 మంది సభ్యులు ఉండగా 1750 మంది రైతులకు రుణాలు ఇవ్వటంతో పాటు రైతులు పండించిన పంటలు నిల్వ ఉంచుకునేలా గోదాంలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే రైతులు పండించిన పంటలను ప్రభుత్వం మద్దతూ ధర ప్రకారం కొనుగోలు చేసి రైతుల ఆర్థిక అభివృద్ధికి సొసైటి దోహదపడిందన్నారు. అలాగే మహిళా సంఘాల్లోని 73 గ్రూపులకు ఎలాంటి ప్రోసీడింగ్ చార్జీలు లేకుండా తక్కువ వడ్డీరేటుకు రూ. 8 కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. త్వరలో సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోలు బంకు ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం సొసైటీ వారోత్సవాలు పురస్కరించుకొని విద్యార్థులకు పెన్నులు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, కార్యాలయం సబ్ డివిజనల్ అధికారి పి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నర్రా సురేంద్రబాబు, అడిటర్ రవికుమార్, సీఈవో వై.వి.వెంకట నారాయణ, రైతులు పాల్గొన్నారు.

ఈపూరు యూటీఎఫ్‌కు నూతన కమిటీ



ప్రెసిడెంట్ వి.నాగేశ్వరరావు



ఎ.వీరాంజనేయులు



ప్రసాదు



కోటేశ్వరరావు

ఈపూరు: యూటీఎఫ్ ఈపూరు మండల శాఖ నూతన కమిటీని వినుకొండ ప్రాంతీయ కార్యాలయంలో బుధవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షునిగా టీవీ సత్యనారాయణ, అధ్యక్షులు వి.నాగేశ్వరరావు (ఎంపీపీఎస్, కొచ్చర్ల), సహాధ్యక్షులు ఎం.డేవిడ్, మహిళా సహాధ్యక్షులుగా డి.గీతా సునంద, ప్రధాన కార్యదర్శిగా ఎ.వీరాంజనేయులు (జడ్పీహెచ్ఎస్, ఈపూరు), కోశాధికారిగా పి. జ్యోతీష్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్స్‌గా పీఏ జిలానీ, డీఎస్ ప్రసాద్, పి.రమేష్‌బాబు, పి. వెంకట్రావు, కె.శ్రీనివాసమూర్తిలు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఎం.రవిబాబు, ఆర్.అజయ్‌కుమార్‌లు వ్యవహరించారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) మండల నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నిక ఏకగ్రీవంగా యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. మండల యూటీఎఫ్ సంఘం నూతన అధ్యక్షులుగా గుడ్లూరి ప్రసాదు (శానంపూడి ఎంపీపీ స్కూలు) మండల ప్రధానకార్యదర్శిగా అల్లి చిన్న కోటేశ్వరరావు గౌరవ అధ్యక్షులుగా పి.సురేష్, సహాధ్యక్షులు డి.రవికుమార్, మహిళా సహాధ్యక్షులుగా జి.కళ్యాణ, ప్రధానకార్యదర్శిగా సి.హెచ్.కోటేశ్వరరావు, ట్రేజరర్ ఎస్.కె.యాకూబ్, కార్యదర్శులు కె.నాగేశ్వరరావు, బి.పుష్పావతి, ఏడుకొండలు, శ్రీనివాసరావు, హాబి, రవి, వీరాంజినేయులు జిల్లా కౌన్సిలర్లు మాదల రామ కోటేశ్వరరావు (కారుమంచి ఎంపీపీఎస్ స్కూలు) టి.కోటేశ్వరరావు (జెడ్పీ ఉన్నత పాఠశాల మతుకుమల్లి) ఎన్నుకున్నారు.

జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ లబ్ధి

- సాతులూరులో వై ఏపీ నీడ్స్ జగన్
- గ్రామానికి రూ.20 కోట్ల మేర మేలు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మస్తాన్‌రావు



కారుచోలలో సంక్షేమ పథకాల బోర్డుని ఆవిష్కరించిన నాయకులు, ప్రజాప్రతినిధులు

నాదెండ్ల: నాలుగున్నరేళ్ల పాలనలో ప్రతి ఇంటికీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు మరోమారు ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ మస్తాన్‌రావు అన్నారు. సాతులూరులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సచివాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం నాలుగున్నరేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా గ్రామానికి రూ.19,29,12,974లు మేలు జరిగిందన్నారు. అనంతరం సమీపంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బండారు శ్రీవరప్రతాప్, పాటిబండ్ల రాజేశ్వరి, ఎంపీడీవో జాకీర్ హుస్సేన్, ఎంఈవో అంజనేయులు, సీడీపీవో శాంతకుమారి, నాదెండ్ల, గణపవరం సొసైటీల అధ్యక్షులు కురుకుంట్ల వెంకటరెడ్డి, మంగు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షుడు మద్దూరి కోటిరెడ్డి, నాయకులు గద్దె కోటయ్య, అంజనేయులు, శ్రీనివాసరావు, కమ్మ సీతారామయ్య, పాటిబండ్ల రాజశేఖర్, సింగారెడ్డి కోటిరెడ్డి, చేరెడ్డి వెంకటరెడ్డి, జెట్టి బొల్లయ్య, పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బత్తుల సీతారామిరెడ్డి, విజయ భాస్కరరెడ్డి, విడదల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు రమేష్, రాఘవయ్య, సచివాలయ కన్వీనర్లు మహబూబ్‌బీ, కొండలు, ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

యద్లపాడులో

యద్లపాడు: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చేసుకుని పారదర్శక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు దీవించాలని ఎంపీపీ పిడతల ఝాన్సీ కోరారు. యద్లపాడు గ్రామంలో బుధవారం వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సందర్శన చేశారు. గ్రామ సచివాలయం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి బీసీకాలనీ, మేదర బజార్‌లోని కుటుంబాలను కలిశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు కీర్తి అరుణ్ కుమార్, పార్టీనాయకులు కోరంగి నాగమల్లేశ్వరరావు, పి.దయాసాగర్ పార్టీ నాయకులు ఉన్నారు.

యద్లపాడులో...

యద్లపాడు: రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా సంక్షేమ పథకాలు అమలు చేసి, తన నాలుగున్నరేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఘంటా శంకర్ చెప్పారు. మండలంలోని కారుచోల సచివాలయంలో బుధవారం 'ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే' (వై ఏపీ నీడ్స్ జగన్) కార్యక్రమం జరిగింది. జేసీఎస్ మండల కన్వీనర్ రాచమంటి చింతారావు సారథ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఎంసీ వైఎస్ చైర్మన్ మానుకొండ వీరారెడ్డి, ఎంపీపీ పిడతల ఝాన్సీ హాజరయ్యారు. ముందుగా పార్టీ నాయకులతో కలిసి శంకర్ పార్టీ జెండాను ఎగురవేశారు. తదుపరి సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు సంబంధించిన సమాచార బోర్డులను, పార్టీ శ్రేణులు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జె.నారాయణమ్మ, పార్టీ నాయకులు షేక్ ముజాఫా, జాజుల సాంబశివరావు, సోమ య్య, సయ్యద్ అలి, దేవగిరి నారపరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, కల్లూరి భూషయ్య, పి బుల్లెబ్బాయి, గుత్తి సింగయ్య, పావులూరి వాసు, చాగంటి శ్రీధర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చేసిన మంచిని చెబుతున్నాం

చిలకలూరిపేట: చేసిన మంచినే చెబుతున్నామని.. రాష్ట్రానికి తిరిగి సీఎంగా జగనన్నే ఎందుకు కావాలని వివరిద్దామని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు చెప్పారు. పట్టణంలోని 27,35 వార్డులతో పాటు మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతగా ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదన్నారు. పట్టణంలోని 27వవార్డులో ఇప్పటివరకు రూ. 21.04 కోట్లు, 35వ వార్డులో రూ. 11.86 కోట్లు, లింగంగుంట్ల గ్రామంలో రూ. 14.09 కోట్ల లబ్ధి జరిగిందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, 27,35 వార్డు కౌన్సిలర్లు అన్నపరెడ్డి శ్రీలక్ష్మి, కేతావతు రమణీబాయి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు క్లస్టర్ -1 పఠాన్ తలహాఖాన్, క్లస్టర్ -2 విడదల కమలేంద్ర, జేసీఎస్ కన్వీనర్ తోట బ్రహ్మస్వాములు, ఎంపీపీ దేవినేని శంకరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కోడె సుధారాణి, లింగంగుంట్ల సర్పంచ్ షేక్ హమీదాబి,మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా యాములయ్య, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులు శ్రమదానం

రొంపిచర్ల: మండలంలోని చాకలికుంట తండా ప్రాథమిక పాఠశాలలో పూర్వపు విద్యార్థులు బుధవారం శ్రమదానం చేశారు. ఆ గ్రామానికి ఆర్టీసీ బస్సు ట్రిప్పు రద్దు అవ్వటంతో విద్యార్థులందరూ ఇంటి వద్దే ఉన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుల అనుమతితో వ్యర్థపదార్థాలను, పరిసరాలను శుభ్రపరిచారు. ఆ పాఠశాలలో విద్యను అభ్యసించిన ప్రస్తుతం వి.రెడ్డిపాలెం మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వినుకొండలో పుస్తక ప్రదర్శన

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వినుకొండ శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి పాల్గొని పుస్తకాలు మన నేస్తాలని, పుస్తకాలను చదవడం వల్ల ఎంతో జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. ఉపాధ్యాయులు కుముదా, శివపార్వతి, కోటేశ్వరరావు, భూక్యా బద్రీనాయక్ పాల్గొన్నారు.

భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమం

వినుకొండ(నూజెండ్ల): ఐసీడీఎస్ వినుకొండ ప్రాజెక్టు ఎ సెక్టారు పరిధిలోని ఉర్దూ స్కూల్ వద్ద సీడీపీవో ఎం.అనురాధ ఆదేశాల మేరకు కిశోర బాలికలతో కలిసి భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శేషకుమారి మాట్లాడుతూ విద్యార్థినులు చదువు మధ్యలో ఆపకుండా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. విద్యపై మక్కువ పెంచుకొని బాగా చదువుకొని ఉన్నతశిఖరాలు అధిరోహించాలన్నారు. బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఉర్దూ స్కూల్ ప్రధానోపాధ్యాయులు నూరుల్లా, అంగన్‌వాడీ టీచర్లు టి. శ్రీదేవి, ఎస్. కె. రజియా, ఎస్కే నీలిమ, మున్ని పాల్గొన్నారు.

సూపర్‌స్టార్ కృష్ణ ప్రథమ వర్ధంతి

నరసరావుపేట: స్థానిక భువనచంద్ర టౌన్‌హాలు ప్రాంగణంలోని గుర్రం జాషువా కళా వేదికపై టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో దివంగత నటుడు సూపర్ స్టార్ హీరో కృష్ణ ప్రథమ వర్ధంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీమంత్రి కాసు వెంకటకృష్ణారెడ్డి, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరేడ్డి, మాజీ వైస్ చైర్‌పర్సన్ కపలవాయి శివప్రసాద్ పాల్గొన్నారు. చిత్ర పరిశ్రమకు కృష్ణ చేసిన సేవలను కొనియాడారు. పట్టణ అధ్యక్షుడు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ పట్టణంలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కాసు దృష్టికి తీసుకొని వెళ్లగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి తప్పకుండా ఆయన జన్మదినమైనా మే 31లోపు ఏర్పాటు చేద్దామని హామీ ఇచ్చారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభించారు. దేశిరెడ్డి మల్లారెడ్డి, ఎం.సుబ్రమణ్యం, షేక్ కరీముల్లా, పద్మాలయ వేణు,షేక్ నబి బాజి, షేక్ మస్తాన్ షరీఫ్ అభిమానులు పాల్గొన్నారు.

గిరిజనుల్లో స్ఫూర్తి నింపిన బిర్సాముండా

చిలకలూరిపేట: గిరిజనుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తి నింపిన యోధుడు బిర్సాముండా అని గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ చెప్పారు. పట్టణంలోని మెడికల్ అసోసియేషన్ హాలులో బిర్సాముండా జయంతిని బుధవా రం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



చిలకలూరిపేటలో మాట్లాడుతున్న సాహితీవేత్త డాక్టర్ పీవీ సుబ్బారావు

నరసరావుపేట ఈస్ట్: పల్నాడురోడ్డులోని శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని రెండవ రోజు బుధవారం పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా గాంధీ స్మారక సమితి అధ్యక్షుడు ఈదర గోపీ చంద్, పల్నాడు కళాక్షేత్రం ఉపాధ్యక్షురాలు చంద్రకళ పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. గ్రంథాలయాధికారి యడ్లపాటి రాధ అధ్యక్షతను నిర్వహించిన కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ స్వర్ణ చినరామిరెడ్డి, బత్తుల మురళీ తదితరులు పాల్గొన్నారు.

రొంపిచర్ల : మండలంలో సంతగుడిపాడు, రొంపిచర్ల గ్రామాలలో గల శాఖా గ్రంథాలయాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజైన బుధ వారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం సంతగుడిపాడు సొసైటీ అధ్యక్షుడు చింతగుంట అంజిరెడ్డి ప్రారంభించారు.

చిలకలూరిపేట: విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ పీవీ సుబ్బారావు చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం వారోత్సవాలు నిర్వహించారు.

నాదెండ్ల: మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో రెండో రోజు బుధవారం 56వ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి రావూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ జాకీర్‌హుస్సేన్ ,ఎంఈవో అంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆటపాటలు అలరించాయి.

బీవీ నాగేశ్వరరావుకు అవార్డు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని తిమ్మాయపాలెం రోడ్డులోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో జరిగిన బాలోత్సవం కార్యక్రమంలో బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, సీనియర్ ఆంగ్ల ఉపాధ్యాయులు బెజవాడ వెంకట నాగేశ్వరరావు, వెంకాయమ్మ దంపతులను సేవా సామ్రాట్ అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (డ్వామా పీడీ) గంగవరపు జోసెఫ్ కుమార్ పాల్గొని బీవీ నాగేశ్వరరావు దంపతులను సన్మానించి అవార్డును అందజేశారు. కరోనా సమయంలో ప్రైవేటు స్కూల్స్‌లో పనిచేస్తున్న టీచర్లకు 13 విడతలుగా రూ. 50 లక్షల విలువైన రైస్ బ్యాగ్స్, నిత్యావసర వస్తువులు, కూరగాయలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సయ్యద్ జఫ్రుల్లా, సీఐ ఎస్. సాంబశివరావు, పాఠశాల యాజమాన్యం కొల్లి లక్ష్మీకుమారి, దేవిశ్రీ, వివిధ సేవా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బరంపేటలో రెండోరోజు జగనన్న సురక్ష



బరంపేట శిబిరంలో వైద్యం కోసం వచ్చిన మహిళకు బీపీ చూస్తున్న వైద్య సిబ్బంది

నరసరావుపేట: స్థానిక బరంపేట ప్రాథమిక వైద్యశాలలో (పీహెచ్‌సీ) బుధవారం రెండోరోజు నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 235 మందికి వైద్యసేవలు అందజేశారు. వీరిలో మహిళలు 158 మంది ఉండగా పురుషులు 62 మంది, పిల్లలు 15 మంది ఉన్నారు. మెడికల్ సర్జన్, ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్లు కల్యాణ్, కరిముల్లా, ప్రాథమిక వైద్యులు ప్రియాంక, షాహిద్ వైద్యసేవలు అందజేశారు. ఏఎంరెడ్డి కంటి హాస్పిటల్ సిబ్బంది 123 మందికి కంటి పరీక్షలు చేసి 16 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరికీ బీపీ, మధుమేహంతో పాటు మలేరియా, టైఫాయిడ్ తదితర జబ్బులకు రక్తపరీక్షలు చేసి నిర్ధారించారు. అవసరమైన వారికి రూ.100లు నుంచి రూ.1500లు విలువచేసే మందులను అందజేశారు. వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు శిబిరం నిర్వహణలో తమ సహకారం అందజేశారు.

పది ఉత్తీర్ణతలో జిల్లాలో ఫస్ట్ ఉండాలి



మాట్లాడుతున్న ఎంఈవో -2 ఎన్ అరుణకుమారి

యద్లపాడు: పదో తరగతి ఉత్తీర్ణతలో పల్నాడు జిల్లాలో యద్లపాడు మండలాన్ని ముందుంచాలని ఎంఈవో -2 ఎన్ అరుణకుమారి పేర్కొన్నారు. మండల పరిషత్ సమావేశం మందిరంలో బుధవారం హెచ్‌ఎంల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యా ప థకాలు, వాటి అమలు, ఉపాధ్యాయులు వినియోగించాల్సిన వివిధ యాప్‌ల గురించి వివరించారు. విద్యతో పాటు అన్ని రంగాల్లోనూ విద్యార్థులకు అవగాహన ఉండేలా చూడాలన్నారు. బాలికల్లో రక్తహీనత లేకుండా ఐఎఫ్ఏ మాత్రల్ని అందించి బంగారుతల్లి కార్యక్రమం కింద అందించిన కార్డుల్లో వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. సొలస జెడ్పీ హైస్కూ ల్ హెచ్‌ఎం ఈవీ శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల విద్య ప్రగతి విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.